వీధి దీపాల ఏర్పాటుకు నిధుల కొరత

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి వెంబడి (ఆర్‌ఓబి) వీధి దీపాలు లేని కారణంగా రాత్రి సమయాలలో పాదాచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న సంగతి తెలిసిందే. అయితే వీటిని అమర్చేందుకు సుమారు రూ.20 నుండి రూ.25లక్షల మేర వ్యయం చేయాల్సి వస్తుండడంతో పురపాలిక యంత్రాంగం ఆ మొత్తాన్ని వెచ్చించే స్థితిలో లేదు. ఫలితంగా సమస్యకు పరిష్కారం లభించలేదు. ఎర్రగుంట్ల పరిసర ప్రాంతా ల్లోని సిమెంటు రంగ పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక సేవలో భాగంగా వీధిదీపాలను అమర్చగలిగితే ప్రయోజనం ఉంటుందని పట్టణ వాసులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం దాతలెవరైనా ముందు కు వస్తే పట్టణ అభివృద్ధిని కాంక్షించిన వారవుతారని పలువురు అంటున్నారు.

పరిశ్రమల సామాజిక బాధ్యత: ఈ ప్రాంతంలోని ఖనిజ సంపద ఆధారంగా తమ వ్యాపారాలను కొనసాగించుకుంటున్న ఇక్కడి ఐసీఎల్, జువారి వంటి సిమెంటు పరిశ్రమలు సామాజిక సేవలో భాగంగా ఇలాంటి పనులకు సులభంగానే నిధులను కేటాయించవచ్చు. అడపాదడపా చిన్నపాటి సేవా కార్యక్రమాలకే పరిశ్రమలు పరిమితం అవుతున్నాయన్న విమర్శల నేపథ్యంలో స్థానిక రైల్వే ఓవర్‌బ్రిడ్జిపై వీధి దీపాల ఏర్పాటుకు చొరవ చూపగలిగితే ఈ ప్రాంతవాసుల నుండి ఆయా యాజమాన్యాలకు అభినందనలు తప్పక లభిస్తాయి. స్థానిక సంస్థల నిధులు పరిమితంగా ఉంటున్న కారణంగా ఇలాంటి భారీ అభివృద్ధి పనులకు పరిశ్రమలు చేయూతనివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా ఎర్రగుంట్ల పట్టణ అభివృద్ధి అంశంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలన్న ఆలోచన ప్రజాప్రతినిధులకు తట్టకపోవడం దురదృష్టకరమని చెప్పవచ్చు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆ దిశగా చర్యలకు ఉపక్రమిస్తారని పట్టణవాసులు ఆశిస్తున్నారు.

టిడిపి నేతలను విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

విశాలాంధ్ర - చెన్నూరు : మీ చరిత్ర ఏమిటో అందరికీ తెలుసునని మీరు తెలుగుదేశం పార్టీ నేతలను విమర్శించే స్థాయి లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత కార్యదర్శి కల్లూరు ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం నాడు వైసీపీ నేతలు మీడియా సమావేశంలొ మాట్లాడిన మాటలకు మేము మాట్లాడాల్సి వచ్చిందన్నా రు. రాష్ట్ర నాయకుని గురించి మా కుటుంబా నికి ఎక్కువ తెలుసునని నీ గుట్టు అంతా మాకు తెలుసునని, మీరు చర్చకు రమ్మంటే ఎక్కడికైనా వచ్చేందుకు మేము సిద్ధమని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, కిషోర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయ కులు షబ్బీర్ హుస్సేన్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, కల్లూరి విజయ భాస్కర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి 1400 పుస్తకాలు బహూకరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : హైదరాబాదు నగరంలో ఉంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచా ర్యులు ఆచార్య వెలుదం డ నిత్యానం దరావు, శ్రీమతి గీతారాణి (1000 పుస్తకాలు ం 100 సిద్ధాంత గ్రంథాలు) , ప్రముఖ రచయిత్రి శ్రీమతి శీలా సుభద్రాదేవి (300 పుస్తకాలు) కలసి మొత్తం 1400 పుస్తకాలను శుక్రవారం నాడు సి.పి.బ్రౌన్ భాషా పరి శోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరిభూషణ రావు, సిబ్బంది నీలకం ఠేశ్వర్లకు అందజేశారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, శీలా సుభద్రాదేవి ఇచ్చిన పుస్తకాల్లో చాలావరకు ఇంతవరకు గ్రంథాలయంలో లేని పుస్తకాలు ఉండడం విశేషమని అన్నారు. వారు బహూకరించిన అమూల్యమైన 1400 గ్రంథాల్లో 'తెలుగు గజళ్ళు ఒక అధ్యయనం', 'పద్యకవిత్వం వస్తువైవిధ్యం', 'చందమామ పత్రిక కథలు పరిశీలన', 'బోయి భీమన్న సాహిత్యం స్త్రీ హృదయావిష్కరణ', ప్రకాశం జిల్లా మహిళా సాహితీమూర్తులు రచనలు పరిశీలన', 'ఆచార్య పి.నరసింహారెడ్డి సాహిత్యానుశీలం', 'శ్రీనాథ మహాకవి ప్రణీత హరవి లాస పరిశీలనం', 'తెలుగు సినీగేయ సాహిత్యం సమకాలీన సమాజ చిత్రణ' వంటి సిద్ధాంత గ్రంథాలు, 'శ్రీశ్రీ పుస్త కాలు', 'ఆంధ్రీకథనం', 'నీలిక', 'కవితావైజయం తి', 'తెలుగులో బౌద్ధం, బౌద్ధసాహిత్యం', 'సంకెళ్ళు తెగాయి', 'ఉపాసన', తెలుగు పద్యకవితా వైభవం', 'రంగారెడ్డి జిల్లా కవులు, రచయితలు సాహిత్యసేవ' తదితర గ్రంథాలున్నాయ న్నారు. గ్రంథాలయానికి పుస్తకా లను బహూకరించిన ఆచార్య వెలు దండ నిత్యానందరావు, శ్రీమతి గీతారాణి దంపతులను, శీలా సుభద్రా దేవిని యోగి వేమన విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందిం చారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక హర్షం వ్యక్తం చేశారు.

యువగళం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : యువగళం పాదయాత్ర సిద్దవటం మండలంలో రెండు రోజులు విజయవంతం చేసినందుకు తెలుగు దేశం కార్యకర్తలకు, నాయకులకు, అభిమా నులకు, ప్రజలకు తెలుగు తమ్ముళ్లకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఒంటిమిట్ట మం డల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంటిమిట్ట మండల బీసీ నాయకుడు, ఒంటిమిట్ట మండల మైనార్టీ నాయకుడు నడింపల్లె మౌలాలి అన్నారు. శుక్రవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ గురువారం తెలుగు ముద్దుబిడ్డ నారా లోకేష్ రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలంలోని టక్కోలి గ్రామంలోకి వచ్చిన సందర్బంగా పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు, రాజంపేట ఎంపీ అభ్యర్థి గంటా నరహరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుతమ్ముళ్లు ఘన స్వాగతం పలికి పెద్దఎత్తున భాజాభజంత్రీలు, బ్యాండు మేళాలతో, బాణాసంచా పేలుళ్లతో గజమాలతో ఘనస్వాగతం పలికారు. శుక్రవారం టక్కోలి నుండి పాదయాత్ర మూలపల్లె మీదుగా సిద్దవటం చేరుకొని బహిరంగ సభను విజయవంతం చేసిన తెలుగుతమ్ముళ్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా మౌలాలి మాట్లాడుతూ పెన్నానది పసుపుదళంగా మారిందని చూస్తుంటే రెండు కళ్లలో పచ్చదనం కళ్లలో కనబడుతుందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ విజయఢంకా మోగిస్తుందని ఆయన తెలిపారు. మౌలాలి 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ చిన్న కార్యకర్తగా పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి నేడు ఒంటిమిట్ట మండల టీడీపీ ఉపాధ్యక్షుడుగా ఎదిగారని ఆయన అన్నారు. దీని కృషి వెనుక రాజంపేట ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆశీర్వాదం, ప్రోత్సాహం ఎంతైనా ఉందని ఆయన కొనియాడారు. రాబోవు రోజుల్లో రాజంపేట అసెంబ్లీ నుంచి బత్యాల చెంగల్‌రాయుడును, రాజంపేట పార్లమెంటు నుంచి గంటా నరహరిని గెలిపించుకొని చంద్రబాబుకు కానుక ఇస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువగళం చూస్తుంటే ఉమ్మడి కడప జిల్లాలో పదికి పది సీట్లు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

రాజంపేట గడ్డపై పాదయాత్ర చేయడం నా అదృష్టం

సిద్దవటం బహిరంగ సభలో నారా లోకేష్

విశాలాంధ్ర-సిద్దవటం : ఘన చరిత్ర కలిగిన రాజంపేట గడ్డపై యువగళం పాదయాత్ర చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా శుక్రవారం సిద్దవటం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడారు. కలియుగ దైవం శ్రీ వారికి 33 వేల సంకీర్తనలు రాసిన అన్నమాచార్యులు జన్మించిన గొప్ప నేల. శివ భక్తుడు శ్రీ భక్త కన్నప్ప జన్మించిన పుణ్య భూమి. ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం, సౌమ్యనాథస్వామి దేవాలయం ఉన్న ఆధ్యాత్మిక కేంద్రం రాజంపేట అని రాజంపేట రాజసానికి గుర్తు సిద్దవటం కోట అన్నారు. ఈ యువగళం దెబ్బకి వైసిపి నాయకుల ప్యాంట్లు తడిసిపోతున్నాయని కడప గడ్డ పై యువగళం గర్జన చూసి జగన్ ప్యాలస్‌లో నాలుగు టీవీలు పగలగొట్టాడన్నారు. నా సొంత జిల్లా లో యువగళం పాదయాత్రకి అంత మంది జనం ఎందుకు వెళ్తున్నారని ప్యాలస్ బ్రోకర్ సజ్జలని జగన్ అడిగాడట. వెంటనే ప్యాలస్ బ్రోకర్ ఆవేశంగా కడప జిల్లా నేతలకి కాల్ చేసి అడిగితే ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు, ఒక్క రూపాయి విడుదల కాలేదు, అన్ని శిలాఫలకాల స్టేజ్ లోనే ఉన్నాయి. నాలుగేళ్లలో మనం పీకింది ఏమి లేదు. అందుకే అంత జనం వస్తున్నారు అని వైసిపి ఎమ్మెల్యేలు చెప్పారట.అప్పుడు జగన్ ఆవేశంతో ఊగిపోయి ఎలా అయినా యువగళాన్ని అడ్డుకోవాలని కోడి గుడ్డు అటాక్ ప్లాన్ చేసాడన్నారు. క్లైమోర్ మైన్లకే భయపడని ఫ్యామిలీ మాది కోడి గుడ్డు బ్యాచ్ కి భయపడతామా అన్నారు. నా మీద కోడిగుడ్డు వేయించి ఎక్కడికి పారిపోతావ్ జగన్. ఏపీలోనేగా ఉండాల్సింది. ఒకవేళ నువ్వు లండన్ పారిపోయినా నీకు కోడిగుడ్ల తో సన్మానం ఖాయం. నా దారి రహదారి. అడ్డొస్తే అడ్రస్ లేకుండా చేస్తానన్నారు. మళ్లీ చెబుతున్నా సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర. భయం నా బయోడేటాలో లేదు, బ్లూ సైకోలకు బాదుడే బాదుడు అన్నారు. మోసానికి మానవ రూపం జగన్. అందుకే మోసగాడు జగన్ అని పేరు పెట్టానని అన్నారు. ఈ మధ్య జరిగిన మూడు ఘటనల గురించి మీకు చెబుతానని మొదటిది సిపిఎస్ మోసం. రెండోవది పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దు. మూడోవది మార్గదర్శి అంశమన్నారు. మోసగాడు జగన్ సొంత బాబాయ్ ని లేపేసి బురద మా పైన వేసాడు. కడప గడ్డ పై నిలబడి అడుగుతున్నా హూ కిల్డ్ బాబాయ్...హూ కిల్డ్ బాబాయ్, బాబాయ్‌ని లేపేసిన కేసులో అవినాష్ అరెస్ట్ అయ్యాడు. ఆ విషయం బయటకి రాకుండా డ్రామాలు ఆడారు. జగన్ అండ్ అవినాష్ కిల్డ్ బాబాయ్ నీ సొంత జిల్లా ప్రజలు చెబుతున్నారు అది జగనాసుర రక్త చరిత్ర అని. బాబాయ్ ఆత్మ జగన్ ని వదిలిపెట్టదు. చేసిన తప్పుకి శిక్ష అనుభవిస్తాడన్నారు. అలాగే విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. మోసగాడు జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలన్నారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం జగన్ అన్నారు. యువగళంలో కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తానని భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మ్యానిఫెస్టో విడుదల చేసామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామన్నారు. అలాగే నందలూరు తన సొంత మండలమైన చెన్నాయగారి పల్లె చుట్టూ సుమారు 1000 ఎకరాల ప్రభుత్వ భూమిని తన చిన్నాన్న మేడా భాస్కర్ రెడ్డితో కలిసి కబ్జా చేసాడు చేతగాని మల్లికార్జున అన్నారు. ఎమ్మెల్యేని మించి జడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డి తమ స్వగ్రామమైన రాజంపేట మండలం ఆకేపాడులో మూడు స్మశానాలున్న గుట్టనే ఆక్రమించి అక్కడ మైసూర్ ప్యాలెస్ లాంటి ఇల్లును కట్టి చుట్టూ వందలాది ఎకరాలు భూకబ్జాలకు పాల్పడ్డాడు. ఒకవైపు ఎమ్మెల్యే చేతగాని మల్లికార్జున్ మరోవైపు జడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజంపేటను సర్వనాశనం చేశారన్నారు. చేతగాని మల్లికార్జున్ స్వార్థం వలనే అన్నమయ్య, పింఛా డ్యాంలు కొట్టుకుపోయాయి. 38 మంది చనిపోయారు, పశువులు, వందల కొద్ది ఇళ్లు అన్ని కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. బాధితులను ఆదుకోలేని చెత్త ప్రభుత్వం ఇది అన్నారు. రాజంపేటను అభివృద్ధి చేసింది టిడిపి సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, రోడ్లు అభివృద్ధి చేసింది టిడిపి. టిడిపి హయాంలో రూ.1500 కోట్లు ఖర్చు చేసి రాజంపేట నియోజకవర్గంని అభివృద్ధి చేసామని ఒంటిమిట్టను ఆంధ్రప్రదేశ్ భద్రాద్రిగా అభివృద్ధి చేసింది టిడిపి. 100 కోట్లు ఖర్చు చేసాం. ఒంటిమిట్ట చెరువుకు సోమశిల జలాలు అందించడానికి 30 కోట్లు ఖర్చు చేమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మాచుపల్లి బ్రిడ్జ్ రెండేళ్ల లో పూర్తి చేస్తామన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జూన్ 20 న చలో విజయవాడను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, భవనిర్మాణ కార్మికులకు ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి పిలుపునిచ్చారు. కడప నగరంలోని స్థానిక చిలకల బావి దగ్గర వున్న హెరాచ్‌మిన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో చలో విజయవాడ కరపత్రాలు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులందరూ భవనిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని పెండింగ్‌లో ఉన్న క్లైములకు వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2007 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, ఈ సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకుని సంక్షేమ కార్డులు ద్వారా సంక్షేమ ఫలాలు అనుభవించే వారన్నారు. అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి పని చేయు ప్రదేశములలో ప్రమాదములు వలన మరణించిన లేక సహజ మరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేదా పాక్షికంగా అంగవైకల్యం కలిగిన కార్మికులవారి కుటుంబములకు ఇచ్చే పారితోషికములతో పాటు భార్య లేదా కుమార్తెలకు సంబంధించిన రెండు కాన్పులకు ఇచ్చే పారితోషికములు మరియు కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు సుమారు 32 వేల పైచిలుకు క్లెయిములు పెండింగ్లో ఉన్నాయని అందు వలన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటునారన్నారు. విద్యార్హతతో సంబంధం లేకుండా 40 వేల రూపాయలు ఇచ్చే విధముగా ప్రకటించాలని, నూతనంగా సంక్షేమ కార్డుల కొరకు అప్లై చేసుకున్న కార్మికులకు వెంటనే సంక్షేమ కార్డులు మంజూరుచేసి, సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని లేనిపక్షంలో జూన్ 20వ తేదీ నాడు చలో విజయవాడ ను జయప్రదం చేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా నాయకులు లింగన్న, బి. రామాంజనేయులు, బాలాజీ,

ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమంలో ఎస్టీయు పాత్ర ఎనలేనిదని ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వివిఆర్ ఎస్టీయు భవన్, కడపనందు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్టీయు 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘునాథరెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు. ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి, ముందుండి నడిపించిన సంఘమనీ, ఉపాధ్యాయలోకం ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనా కొనియాడదగిన దన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్, ఇంక్రిమెంట్లు, డిఎ, హెచ్ఆర్ఎ, ఎఎయస్, పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటాలతోనే సాధ్యమైందన్నా రు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు- బాలగంగిరెడ్డి, ఇలియాస్ భాషలు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో చర్చలు, పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. అనేక సందర్భాలలో అధికారంలోకి వచ్చిన వెంటనే సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాటమార్చి, ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామనడం అన్యాయమన్నారు. గత పీఆర్సీ మరియు డిఎ బకాయిలు చెల్లించకుండా, తిరిగి పన్నెండో పీఆర్సీ వేస్తామనడం హాస్యాస్పదమ న్నారు. పీఆర్సీ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూ పించుకోవాలంటే, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఈ కార్యక్రమంలో వీణా విజయరామరాజు కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించిన తదనంతరం సంఘ శ్రేయస్సు కోసం కృషిచేసిన త్యాగధనుల సేవలను కొనియాడారు. తరువాత సంఘ పతాకా విష్కరణ గావించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నకేశవరెడ్డి, సీనియర్ నాయకులు సురేష్ బాబు, రెడ్డన్న, రాష్ట్ర కన్వీనర్ రవిశంకర్ రెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విశ్వనాథరెడ్డి, మహబూబ్

జనం టీడీపీని నమ్మే పరిస్థితిలో లేరు

రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనం మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని గతంలో మూడు సార్లు అవకాశం ఇస్తే ఈ రాష్ట్రానికి ఏం చేశారు అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్బంగా స్థానిక వైఎస్ఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మిడి మిడి జ్ఞానంతో లోకేష్ మాట్లాడుతున్నారన్నారు. రాయించిన స్క్రిప్ట్ చదువుతూ వెళుతున్నారని జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మిషన్ రాయలసీమ పేరుతో లోకేష్ నిర్వహించి కార్యక్రమం ప్రైవేట్ ఈవెంట్‌గా ఉందన్నారు. రాయలసీమ లో అభివృద్ధి వైఎస్ అర్ కు ముందు, తరువాత అని చూసుకోవాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో గండి కోట, హంద్రీ నీవా, గాలేరు నగరి అలాగే పెండింగ్ పెట్టారు. రాయలసీమ ప్రాజెక్ట్ ల గురించి మాట్లాడితే హక్కు లేదు.స్పోర్ట్స్ హబ్ చే స్తామంటున్నారు. వైఎస్ఆర్ కడపలో స్పోర్ట్స్ స్కూల్ తెచ్చారు. జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్‌లను 94లో పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ట్రిబ్యునల్‌లో నీటి కేటాయింపులు జరిగి ఉండేవన్నారు. పోతిరెడ్డిపాడు వెడల్పు చేస్తూంటే కోస్తా నాయకులతో లేఖలు రాయించారు.ఇటీవల ప్రాజెక్టు పనులు.చేపడితే అడ్డుపడింది టిడిపి కదన్నారు. గతంలో మూడు సార్లు అవకాశం ఇస్తే ఈ రాష్ట్రానికి ఏం చేశారన్నారు. జనం మిమ్మలను.నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కర్నూల్ కు హై కోర్ట్ రాకుండా అడ్డుకొని ఇప్పుడ హై కోర్ట్ బెంచ్ పెడతామని చెప్పడం దారుణమన్నారు.అవకాశం ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. కుల సంఘాల తో సమావేశాలు ఏర్పాటు చేసి, కుల రాజకీయాలు చేస్తున్నారు. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో మళ్లీ జనాన్ని మోసం చేస్తున్నారు. కడప కొప్పర్తి పరిశ్రామిక వాడలో నాలుగేళ్లలో వెయ్యి కోట్ల కేంద్ర నిధులు తెచ్చారన్నారు. రాయల సీమకు ఏమీ చేయకుండా ఇప్పుడు ఉపాధి కల్పిస్తామని చెబుతున్నారు. రాయలసీమకు చేసిన అన్యాయానికి ప్రజలకు క్షమాపణ చెప్పి తిరగాలన్నారు. వైసిపి పథకాలను కాపి కొట్టి, ఆల్ ఫ్రీ బాబు అని చెప్పడం అవివేక చర్య అన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో మాట మార్చారన్నారు.ఎంత మంది పిల్లలు ఉన్నా అమ్మ ఒడి ఇస్తామని చెబుతున్నారు. భాధ్యత లేని తండ్రీ కొడుకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. రాయలసీమ లో అన్ని సామాజిక వర్గాలను మోసం చేసి మళ్లీ సామాజిక న్యాయం చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాయలసీమకు వ్యతిరేకంగా సినిమాలు చేసి అవమాన పరిచినందుకు, పోతిరెడ్డిపాడు ను అడ్డుకున్నందుకు రాయలసీమ యాత్ర ముగుస్తున్న సందర్భంలో తండ్రి, కొడుకులు ఇద్దరు ముక్కు నేలకు తాకి క్షమాపణ చెప్పాలన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి అని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా మహబూబ్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించండి అని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, బద్వేల్ యువజన నాయకుడు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ పీర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాల సుందరీకరణ జరుగుతుందని త్వరలో పిల్లలకు బెంచీలు సౌకర్యం స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ త్రాగునీటి సదుపాయం ఏర్పాటుతో పాటు మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తుకి వాటిని ఉపయోగించండి అని అన్నారు. అమ్మఒడి పథకం వర్తింపు, ప్రతిరోజు నాణ్యమైన భోజనం వారానికి ఐదు కోడి గుడ్లు, చిక్కీలు, రాగి జావా, అంద చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్ మూడు జతలు, స్కూల్ బ్యాగ్, షూ, సాక్సులు, బెల్ట్, టెస్ట్ బుక్స్, వర్క్ బుక్స్ ఇస్తున్నారు. విశాలమైన తరగతి గదులు ఆటస్థలం నెలకు ఒకసారి విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు బ్రియాన్స్ హాస్పిటల్ మరియు ప్రభుత్వ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యా యులతో బోధన పిల్లలకు ఆరోగ్యంగా ఆనందంగా ఒత్తిడి లేకుండా చదువుకునే ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పీరయ్య, ఎస్ఎంసి చైర్మన్ కె.విజయభారతి, హెడ్మాస్టర్ రోశయ్య, ఉపాధ్యాయులు చిత్తా రాజానందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా గ్రంథాలయ విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా వ్యాప్తంగా 62 శాఖా గ్రంథాలయాలలో మే 8 నుండి జూన్ 11 వరకు వేసవి శిక్షణా శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ యల్.ఉషారాణి తెలిపారు. పిల్లలలో చదివే అలవాటు, సృజనాత్మక శక్తి పెరిగిందన్నారు. శుక్రవారం కడప బ్రౌన్ శాస్త్రి సమావేశం మందిరంలో కడప జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ వేసి విజ్ఞాన శిబిరము ముగింపు సమావేశం జరిగినది. జ్యోతి ప్రజ్వలన గావించారు. ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలలో పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డాన్స్, అతిధులతో ప్రసంగాలు, డ్రామా, వ్యక్తిత్వ వికాస ప్రసంగాలు, అంశాల వారీగా శిక్షణా తరగతులు నిర్వహించమన్నారు. వేసవి శిబిరాలలో ఉచితంగా బోదించే రిసోర్స్ పర్సన్లను, స్వచ్ఛంద కార్యకర్తలను, గ్రంథాలయ అధికారులు సిబ్బందిని అభినందించారు. సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో సమ్మర్ క్యాంపులు, వారోత్సవాలు గ్రంథాలయాలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ముఖ్య అతిథి డీఈవో వై.రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానంతో పాటుగా లోకజ్ఞానం తెలుస్తుందన్నారు. కాంపిటీటివ్ పరీక్షలకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. చదివి చర్చించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. సర్వ శిక్ష అభియాన్ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు చదువులు ఎవరు చెరిపేయలేరని అభిప్రాయపడ్డారు చదువుకున్న వారికి సమాజంలో గౌరవం ఉంటుందని చెప్పారు అందుకే పిల్లలకు నీతి వాక్యాలు, పద్యాలు నేర్పించాలని సలహా ఇచ్చారు. పుస్తకాల చదవడం కారణంగా మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ అనపర్తి పిచ్చయ్య చౌదరి, చైర్ పర్సన్ లింగాల ఉషారాణి, బాల వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ గంగయ్య, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, డిఇఓ రాఘవరెడ్డి ఎస్ఎస్ సి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి గ్రంథాలయం అధికారులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దిన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్ సుబ్రమణ్యం, సిబ్బంది శ్రీనివాసులు, సుబ్బమ్మ , హరి కృష్ణ , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువగళంకు తరలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కు తరలివెళ్ళిన బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, యల్లటూరి, సాంబ శివారెడ్డి, నరసింహారెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు రాయచోటి జిల్లా రాజంపేటలో యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు.

హరీష్ రెడ్డి కార్యాలయంలో ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర-పీలేరు : ఏపీఎండిసి డైరెక్టర్ సి. హరీష్ రెడ్డి కార్యాల యంలో శుక్రవారం ముస్లింలు ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డికి ముస్లింలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువలతో సత్కరించారు. అలాగే మరికొందరు గజమాలలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం , హరీష్ రెడ్డికి మరింత ఉజ్వల భవిష్యత్తు చేకూరాలని దువా ప్రార్థనలు చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షుడు చిన్న ఎల్లప్ప , కార్పెంటర్ అసోసియేషన్ నాయకుడు సైఫుల్లా, మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా,రహంతుల్లా, జాకీర్, ఖాదర్ బాషా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వైఎస్ఆర్ కడప జిల్లా



ఎమ్మెల్యేను సత్కరించిన ఉద్యోగ సంఘ నేతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం ఎంతో ఆనందదాయకం అని ఎన్జీఓ సంఘం అధ్యక్షులు రఘురామిరెడ్డి పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని శాలువాలతో సత్కరిం చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, మున్సిపల్ కమీషనర్ వెంకట రమణయ్య, ఎన్జీఓ సంఘ సభ్యులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దువ్వూరు మండలం ఏకోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ మాచమ్మతల్లి అమ్మవారిని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్‌కు ఆలయ సిబ్బంది స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలని ఆలయ కమిటి సభ్యులు అందచేశారు.

సమస్యలపై ఏఆర్‌జీఎంకు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైల్వే స్టేషన్‌లో అపరిష్కృతం గా ఉన్న పలు సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏఆర్‌జీఎం (అసిస్టెంట్ రైల్వే జనరల్ మేనేజర్)కు పురపాలిక కౌన్సిలర్ ఎరికలరెడ్డి ఓ వినతిపత్రం అందజేశారు. ఫుట్ఓవర్ బ్రిడ్జిని రెండు వైపులా పెంచాలని, రెండవ ప్లాట్‌ఫారమ్‌పై రాత్రి సమయాల్లో లైట్లు నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకోవాలని బుకింగ్‌పాయింట్ వద్ద ఫ్యాన్లు అమర్చాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలను కూడా ఆ వినతిపత్రంలో ప్రస్తావించారు. సమస్యలను సావధానంగా ఆలకించిన ఏఆర్ జీఎం వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నేడు విద్యుత్‌సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో డిప్యూటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి కోరారు. సబ్‌స్టేషన్లలో మరమ్మత్తు పనులు, వంగిన విద్యుత్ స్థంభాలను మార్చడం, కిందకు వేలాడుతున్న తీగలను సరిచేయడం, తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను ఈ సమయంలో చేపట్టనున్న దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ కారణంగా సరఫరాలో కలిగే అంతరాయానికి సహకరించాలని వినతిచేశారు.

ఏపీఆర్జేసీలో మెరిసిన ఉచిత కోచింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర-కడప: పులివెందుల స్నేహిత అమృతహస్తం సేవా సమితి, ఉచిత ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఏపీఆర్జేసీలో కోచింగ్ పొందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారం దాదాపు నెలరోజుల పాటు ఏ పి ఆర్ జె సి ప్రవేశాలకు నిర్వహించిన ఉచిత కోచింగ్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన ఏపీ ఆర్ జెసి లో ఫలితాలలో ఉచిత కోచింగ్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకు లు సాధించారు. మల్లిపెద్ది జ్యోతి, విశృత్ 97 మార్కులతో 217 ర్యాంకు, రెడ్డి సౌమ్య 76 మార్క్ లతో 1088, జ్ఞాతిక గౌరి 84 మార్క్ లతో 1755 ర్యాంకు, వనజ 68 మార్క్ లతో 1852 ర్యాంకు ఇలా 5 వేల లోపు 9 మంది విద్యార్థినిలు ర్యాంకు లు సాధించగా వీరిలో కొంతమంది మొదటి కౌన్సిలింగ్, మరి కొంత మంది రెండో కౌన్సిలింగ్ ద్వారా కళాశాలల్లో సీట్లు పొందుతారని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం గురువారం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు రావడానికి ఎనలేని కృషి చేసిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికులకు అవసరమైన వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణ పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న ఆటోగనర్‌ను అభివృద్ధి చేసి అక్కడ కార్మికులకు అవసమరైన మౌళిక వసతులను కల్పిస్తామని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు తెలిపారు. ఆ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కార్మికులతో వారు సమావేశమయ్యారు.. ఎపిఐఐసి ద్వారా కొత్త ఆటో నగర్ ను అభివృద్ధి పరుస్తామన్నారు.అక్కడ కార్మికులకు అవసరమయిన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని వారు కార్మికులకు హామీనిచ్చారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-వేముల: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య కోరారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తవారిపల్లె లో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా. డెంగ్యూ వ్యాదుల నివారణ కోసం అవగాహనా కల్పించారు. సిద్దయ్య మాట్లడుతూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరాలు వచ్చినట్లు అయితే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి అని. దోమకాటు వలన మలేరియా,డెంగ్యూ వ్యాధులు సంబవిస్తాయన్నారు. దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలి అని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో సీహెచ్ఓ వీణా కుమారి ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్. నాగేశ్వరీ ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

జగనన్నా..ఇదేమిటన్నా..!

- ఆర్టీపీపీ కాంట్రాక్టు కార్మికులు ఎవరు-
- వీరు పర్మినెంట్‌కు అర్హులేనా
- మీరిచ్చిన హామీ ఏమైంది - కార్మికుల్లారా ఏకం కండి



విశాలాంధ్ర-యర్రగుంట్ల : తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విపక్ష నేత హోదాలో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందో ఎవ్వరికీ బోధపడడం లేదు. గత నాలుగేళ్లుగా ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ)లో పనిచేస్తున్న సుమారు 1600 మంది కాంట్రాక్టు కార్మికులు పలు దఫాలు ఉద్యమాలు సైతం నిర్వహించారు. కానీ ముఖ్యమంత్రి స్పందించలేదు. తాజాగా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలుప్రారంభించింది. కానీ పురుషులందు పుణ్యపురుషులు వేరయా అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఉందన్న విమర్శ నెలకొంది. రాష్ట్రంలో కాంట్రాక్టు ప్రాతిపదికన విధానంతో పాటు ఔట్‌సోర్సింగ్ అనే ముద్దుపేరుతో కూడా కాంట్రాక్టు కార్మికుల విధానం అమలులో ఉంది. ప్రభుత్వం తాజాగా కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే షరతులతో కూడిన ప్రక్రియ ద్వారా కొంతమందిని పర్మనెంట్ చేసేందుకు చర్యలు మొదలు పెట్టింది. ఈ లెక్కన ఇక్కడి ఆర్టీపీపీలోని కార్మికులు కాంట్రాక్టు కార్మికులా లేక ఔట్‌సోర్సింగ్ కార్మికులా అనే ధర్మ సందేహం ప్రశ్న రూపంలో కలుగకమానదు. ఉండబడిన సమాచారం మేరకు ఆర్టీపీపీ కార్మికులు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగానే పరిగణించబడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రస్తుతం ఇక్కడ ఎన్నో ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో తమ బతుకులు దుర్భరంగా వెల్లదీస్తున్న సుమారు 1600 మంది కార్మికుల పరిస్థితి ఏమిటి, వీరు పర్మనెంట్‌కు అర్హులు కాదా అనే చర్చ ప్రారంభమైంది. జిల్లావాసి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీపీపీ కార్మికుల దీన స్థితిపై ఎందుకు స్పందించడం లేదో అర్థం కాని పరిస్థితి. ఆర్టీపీపీలోని విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో శ్రమించేది పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులేనన్న సంగతి బహిరంగ రహస్యమే. సరైన కనీస వేతనాలకు కూడా నోచుకోని ఈ కార్మికులు ఎన్నో ఏళ్లుగా తమ శ్రమశక్తిని ధారపోస్తూ వెలుగును ప్రసాదిస్తున్నారు. ఎప్పుడో ఓసారి తాము కూడా పర్మనెంట్ ఉద్యోగులుగా మారకపోతామా అనే ఆశతో వీరు అలాంటి ఉత్తర్వుల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కానీ వీరి ఆశలు నెరవేరే సూచనలు కనిపించడం లేదు. తాజాగా జగన్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే పర్మనెంట్ చేయబోతోంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల పరిస్థితిని ఈ ప్రభుత్వం పక్కకు నెడుతూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఇలాంటి నేపథ్యంలో ఆర్టీపీపీ కార్మికులకు న్యాయం జరిగే అవకాశం కనుచూపు మేరలో కనిపించడం లేదు. విద్యుత్‌రంగ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 23వేల మందిని వెంటనే పర్మనెంట్ చేయాలని నినదిస్తూ ఇటీవల దశలవారీ ఉద్యమానికి తెరలేపిన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రభుత్వ తాజా నిర్ణయంపై గళం విప్పాల్సిన ఆవశ్యకత, ఉద్యమించాల్సిన అవసరం ఎంతైన ఉంది. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అనే నినాద స్పూర్తితో కార్మికులు కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైంది. లేనిపక్షంలో అర్థాకలితో దీనమైన బతుకులతోనే చావాల్సి ఉంటుంది. ఆర్టీపీపీలో లెక్కకు మించి కార్మిక సంఘాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా కార్మికులు ఏకం కావాల్సిన ఆవశ్యకత ప్రధానంగా ఉంది. ఇటీవలి కాలంలో కార్మికవర్గంలో కార్మిక దృక్పథం, స్పృహ సన్నగిల్లిందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఈ కారణంగానే పోరాటాలు మృగ్యమై పరిశ్రమల్లో యాజమాన్యాలు చెప్పిందే వేదంగా నడుస్తోందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఫలితంగానే కనీస వేతనాల పెంపు అనే అంశం అటకెక్కింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనైనా ఆర్టీపీపీ కార్మికులకు ఉపయుక్తమైన చర్యలకు జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టకపోవడం బాధాకరం. ఇక మిగిలింది యుద్ధమే. కార్మికులు ఏకతాటిపై పోరాడితే తప్ప ఫలితం ఉండదు. ఆ దిశగా కార్మికులు ఉద్యమ రణరంగం వైపు ప్రస్థానం ప్రారంభించాలని కోరుకుందాం.

వీధిలైట్లు అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజిక వర్గంలోని రాజుపాళెం మండలానికి సంబంధించి పలు గ్రామాలకు వీధిలైట్ల సమస్య ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తన సొంత డబ్బు రూ.4లక్షల 60వేలను శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆ గ్రామాల సచివాలయాలకు సంబంధించిన అధికారులకు అందచేశారు. గ్రామాలలో వీధిలైట్లు లేవని పలువురు తన దృష్టికి తెచ్చారని వెంటనే స్పందించి వీధిలైట్లను అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండల ఉప మండలాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, జడ్పీటీసీ జీరెడ్డి అంజనాదేవి, మండల ఇంచార్జ్ గుద్దేటి రాజారాంరెడ్డి, వైకాపా అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి బోర్డ్ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

12న సీతారామ లక్ష్మణ్ ఆంజనేయ స్వామి ధ్వజస్థంబ మహోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండ లంలోని రేకులకుంట పంచాయతీలోని శ్రీలక్ష్మి బాలాజి నగర్ నందు నూత నంగా నిర్మించిన శ్రీరామ స్వామి దేవాలయం నందు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవతా మూర్తుల నూతన యంత్ర ప్రతిష్ట విగ్రహా ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవములు 12వ తేది నుండి 14వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 12వ తేది సోమవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు గంగానయ నము, గణపతి పూజ, స్వస్తి వాచనము, మాతృకా పూజ, రక్షా బంధనము, ఆచార్యాది ఋత్విగ్వరణము, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశ స్థాపనము, ఏకలింగతో భద్రమండల కలశస్థాపన, అఖండ దీప ప్రతిష్ట వాస్తు మండలా రాధన, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం మృత్సంగ్రమణము, అంకురారోపణము, ప్రధాన దేవావాహణము, అగ్ని ప్రతిష్ట, దీక్షాహోమమం, మూలమంత్రము, మంగళహారతి స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి 1:10 నిమిషాల నుండి 2:30నిమిషాలలోపు ధ్వజయంత్ర ప్రతిష్ట, గవిని రాళ్ల ప్రతిష్ట, అంకాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మతల్లి యంత్రప్రతిష్ట, 13వ తేది మంగళవారం ఉదయం 8గంటల నుండి 2గంటల వరకు ప్రాతకాల పూజ, గ్రామోత్సవం, యంత్రములకు అభిషేకం, పారాయనము, గణపతి హోమం, రుద్రస్వాహాకార హోమము, ఆదిత్యాది నవగ్రహ హోమం, వాస్తుహోమం, సాయంత్రం మహాన్నవనము, క్షీరాభిషేకం, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, పుష్పాధినివాసము, అధివాస హోమములు, మంగళహారతి, స్వస్తి తీర్థప్రసాద వినియోగం, 14వ తేది బుధవారం తెల్లవారుజామున 4గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రాత:కాల పూజ, ప్రతిష్టాహోమము, శాంతిపౌష్టిక హోమములు, గర్తపూజ, శిఖల కళష ప్రతిష్ట, బింబకళాన్యాసము, పూర్ణాహుతి, శాంతి కళ్యాణము, ఆశీర్వచనము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలకు కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబుతో పాటు ప్రజాప్రతినిధులు హాజరౌతున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

ముంపు పరిహారం కోసం పత్రాలు సేకరణ

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన మొదటి విడత 14గ్రామాలకు సంబంధించిన పునరావాసా ప్యాకేజీ కోసం ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ పత్రాలు ఈనెల 5వ తేది నుండి తీసుకుంటున్నామని శుక్రవారం రోజుకు దాదాపు 8000పిడిఫ్‌లకు గాను సుమారు 6600 మంది పత్రాలు అందచేశారని, సోమవారం నుండి పత్రాలు తీసుకోవడం జరుగుతుందని తహాసీల్దార్ శోభన్‌బాబు పేర్కొన్నారు.

యదేచ్ఛగా ఇసుక రవాణా

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండలంలోని పొట్టిపాడు ఇసుక రీచ్‌లో ఇసుక అక్రమ రవాణా గత వారం రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగిస్తున్నారు. సంబంధిత ఒక్క అధికారి కూడ స్పందించలేదు. ఈ వారం రోజుల్లో కోట్లాది రూపాయలు ఇసుక రవాణా జరిగినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పొట్టిపాడు నందు గల ఇసుక రీచ్‌ను జై పవర్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం కాంట్రాక్ట్ అప్పగించింది. వారికి 01.06.2023వ తేదికి కాంట్రాక్ట్ గడువు ముగిసింది. గడువు ముగిసినప్పటికి ఇసుక రవాణా కొనసాగుతుంది. ఈ విశయంపై విలేకరులు సంబంధిత సంస్థ వారిని ప్రశ్నించగా అనుమతులు పొడిగించారని చెప్తున్నారే తప్ప ఎలాంటి అనుమతి పత్రాలు లేవు. ఈ విశయంపై మైన్స్ అండ్ జియాలజి డిప్యూటి డైరెక్టర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులను సంప్రదించగా స్పష్టమైన సమాధానం లేదు. ఇసుక తవ్వకాల గురించి వారికి తెలియజేసినప్పటికి ఎలాంటి చర్యలు లేవు. ఈ విశయం పైన శుక్రవారం సీపీఐ జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతుల బృందం ఇసుక రీచ్‌ను పరిశీలించి ఇసుక అక్రమ రవాణాకు అధికారులు కూడ సహకరించడం దారుణం అని, రెండు రోజులుగా ఈ విశయంపైన పెద్దఎత్తున చర్చ జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదో అని ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతుందని వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని లేని ఎడల ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

రేపు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమ్మర్ తరగతులు ముగింపు మరియు నూతన విద్యా సంవత్సర ప్రారంభ సందర్భంగా తేదీ:11.06.2023 ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పులివెందుల, శిల్పారామంలో విజయవాడ వారి ఎక్సలెంట్ ఇన్సిట్యూట్ మరియు ఎక్సలెంట్ నాగార్జున స్కూల్, పులివెందుల సంయుక్తంగా వారి చిన్నరులచే శ్రీ చిట్టి డ్యాన్స్ మాస్టర్ పాఠశాల కరస్పాండెంట్ గ్రీతా అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

నెలాఖరుకు అభివృద్ధి పనులు పూర్తిచేయాలి: ఓఎస్డీ

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణ పరిధిలో నిర్మాణదశలో ఉన్న అభివృద్ధి పనుల ను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం ఆయన అభివృద్ధి పనుల పురోగతిని ఓఎస్‌డీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే మెడికల్ కళాశాలలోని ఓపీడీ బ్లాక్‌తో పాటు నర్సింగ్ కళాశాల ,నగరవనం, గరుడాల, స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్, నుటెక్ బయోసైన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, శిల్పారామం అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుత్తేదారులు, అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయా లని కోరారు. జులై8న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన చేతుల మీదుగా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు, గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువగళం పాదయాత్రకు స్వాగతం పలికిన అభిమానులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రకు కడప నగర ప్రజలు ఘన స్వాగతం పలికారు. కడప నియోజకవర్గంలో యువగళం సారధి నారా లోకేష్ 120వ రోజు యువగళం పాదయాత్రకు టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్ ఆధ్వర్యంలో మహిళలతో మంగళ హారతి గజమాలతో స్వాగత సత్కారం చేయడం జరిగింది. అనంతరం టిడిపి పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాస కోదండరామ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసు కుంటూ ఇవ్వగల పాదయాత్రను కొనసా గిస్తున్నారని పాదయాత్రను ప్రజలు విజయవంతం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల గంగాధర్ యాదవ్, జయ కుమార్, ఆనంద్, జానారెడ్డి, గోవింద్, వాసు పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- అట్లూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వ హించు యువగళం పాదయాత్ర నేడు శనివారం ఉదయం 10 గంటలకు సిద్దవటం నుండి అట్లూరు మండలంకు చేరుకుంటుం దని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అట్లూరు క్రాస్‌రోడ్డు అబ్బిరెడ్డిస్వామి వెనుక భాగాన జరుగుతున్న పాదయాత్ర, నారా లోకేష్ బస చేసే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యువ నాయకు డు బోవిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టీడీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పార్టీ జెండాలను పెద్దఎత్తున సిద్ధం చేస్తున్నారు. అనంతరం పాదయాత్రకు హాజరయ్యే ప్రజలకు మజ్జిగ, మంచినీటి సౌకర్యం, భోజన వసతి మొత్తం మంచూరు సూర్యనారాయణరెడ్డి తన సొంత నిధులతో ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ సీనియర్ నాయకులు బోవిళ్ల నందగోపాల్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు అమరనాథరెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు అనిల్‌కుమార్, తప్పిట గంగిరెడ్డి, బోవిళ్ల జయ కృష్ణారెడ్డి, - బోవిళ్ల అబ్బిరెడ్డిగారి నరసా రెడ్డి, కోనయ్య, బోవిళ్ల సుధాకర్‌రెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రుషికేశవ, బోవిళ్ల రామచంద్రారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో జరిగిన 5, 6, 7, 8 తేదీలలో మన ప్రియతమ నాయ కులు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భారీ ఎత్తున అతి ఘనంగా అతి వైభవంగా అతి ఉత్సాహంగా పాల్గొని ఈ పాదయాత్రను దిగ్విజయంగా విజయవంతం చేసిన కడప నగర ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులకు, నగర నాయకులకు, డివిజన్, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలకు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి విఎస్ అమీర్‌బాబు అన్నారు.

ఇల్లూరు నుండి ఇసుక తరలింపునకు యత్నం

అధికార పార్టీ నేత సోదరుడి నిర్వాకం- వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ సమీపంలో పెన్నానది నుండి అనధికారికంగా ఇసుకను తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని ఆ గ్రామానికి చెందిన పలువురు అడ్డుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఇసుకను తరలించేందుకువీలుగా యంత్రాలతో ఇక్కడికి వచ్చిన వారిని గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. సమాచారం అందుకున్న కలమల్ల పోలీసులు రంగప్రవేశం చేసి వాహనాలను వెనక్కు పంపారు. అధికార పార్టీ ఓ ముఖ్యనేత సోదరుడు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెన్నా, పాపాగ్ని నదుల ఇసుకను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇల్లూరు వద్ద పెన్నానది నుండి కూడా ఇసుకను తరలించాలని భావించిన సదరు వ్యక్తి ప్రయత్నాలను గ్రామస్తులు అడ్డుకోవడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇక్కడ అధికారికంగా ఇసుక రీచ్ ఉండేది. నిర్ణీత గడువు ముగియడంతో అనధికారికంగా తరలించేందుకు జరిగిన ప్రయత్నాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామస్తులకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. ప్రభుత్వ గృహ నిర్మాణాల అవసరాల నిమిత్తం ఇసుకను తరలించే వెసులుబాటు ఉండడాన్ని పోలీసులు గుర్తుచేశారు. జిల్లాలో అనేక చోట్ల ఇసుక తరలింపుకు అవకాశం ఉన్నప్పటికీ ఇక్కడికే ఎందుకు రావాలంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్‌తో పాటు మరికొందరిని కలమల్ల పోలీసుస్టేషన్‌కు రప్పించి చర్చించినట్లు సమాచారం. ఈ చర్చల్లో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు సైతం పాల్గొన్నట్లు తెలుస్తోంది.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆరుగాలం శ్రమిస్తున్న రాష్ట్ర రైతాంగాన్ని మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వం ఆదుకుంటోందని.. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు రైతులు పసుపును అమ్ముకోరాదని ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి తెలిపారు. శుక్రవారం రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పసుపు పంట కొనుగోలు కేంద్రాన్ని జడ్పి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ... రైతులను అన్ని విధాల ఆదుకొనడానికి జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని... ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ప్రస్తుత పసుపు పంటకు ప్రభుత్వం రూ. 6850 గా మద్దతు ధరను నిర్ణయించడమైనదన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోరాదని చెప్పారు. పసుపు పంటను అమ్ముకొనదలచిన రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పసుపు పంటను అమ్ముకొనదలచిన రైతులు సీఎం యాప్ లో ఈక్రాప్ ద్వారా పేర్లను రిజిస్టర్ చేసుకున్న వారి పసుపు పంటను నాణ్యత పరిశీలించి కొనుగోలు చేస్తామని ఏపీ మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ తెలిపారు. పసుపు పంటకు ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించడంతో పాటు కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా రైతులు తమ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఏపీ మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ త్యాగరాజు, రాజంపేట వ్యవసాయ శాఖ ఏడి, మార్కెట్ కమిటీ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

గాలివీడు ఎంపిడిఓగా శ్రీనువాసులు రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: గాలివీడు నూతన ఎంపిడిఓగా ఎస్. శ్రీనువాసులురెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.2007 బ్యాచ్ లో గ్రూప్-2 ద్వారా ఈఓపీఆర్డీ ఎంపికపైన ఆయన ఇటీవల జరిగిన ప్రమోషన్స్ లో కమీషనర్ ఉత్తర్వుల మేరకు గాలివీడు ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టునట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో గతంలో ఇంచార్జ్ ఎంపిడిఓగా వున్న ఈఓపీఆర్డీ శేఖర్ నాయక్,జూనియర్ అసిస్టెంట్ నాగరాజు నాయక్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధులు నిర్వహించండి జీతాలు చెల్లిస్తాం

విశాలాంధ్ర- రామసముద్రం: పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో చేరాలని జీతాలు చెల్లిస్తామని ఈవోపీఆర్డి చలపతిరావు సూచించారు. మండల కేంద్రమైన రామసముద్రంలో మూడు రోజుల నుండి పారిశుద్ధ కార్మికులు తమకు ఎనిమిది నెలల నుండి జీతాలు చెల్లించి పోవడంతో గైర్హాజరయ్యారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయింది. శుక్రవారం కార్మికులను పిలిచి చలపతిరావు మాట్లాడి పంచాయతీలో నిధుల కొరత కారణంగా జీతాలు చెల్లించ లేదని వెంటనే జీతాలు చెల్లిస్తామని చెప్పారు. దీంతో వారు తిరిగి విధుల్లో చేరేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విద్యావతి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : మండల అభివృద్ధి అధికారి గా శుక్రవారం ఎస్ సూర్యనారాయణ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన ముద్దునూరు మండలంలో ఏవోగా పని చేస్తూ పదోన్నతిపై రామాపురం మండల ఎండిఓగా బాధ్యత చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న హైదర్‌వల్లి చక్రాయపేట మండలానికి బదిలీ అయ్యారు.

గర్భిణీలు పిఎంఎస్ఎంఎని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 9 మరియు 10 తేదీలలో జరిగే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం గ్రామీణ ప్రాంత గర్భిణీలకు వరమని, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు ఈ కార్యక్రమంలో గర్భిణీలకు మహిళా వైద్యురాలిచే ఉచిత పరీక్షలు, రక్త పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, టీకాల కార్యక్రమం అందించబడతాయని, కావున అందరు గర్భిణీ స్త్రీలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు శ్రీ నిజ ఆధ్వర్యంలో 65 మంది గర్భిణీ స్త్రీలకు సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైసోర్ హిమ శంకరి, ఎంఎల్‌హెచ్‌పి లు పాల్గొన్నారు.

సిసి పల్లె రెండవ రోజు గడపగడపలో పాల్గొన్న ఎంఎల్ఏ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని సీసీ పల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కడపవాండ్లపల్లె ,ఎర్రదొడ్డిపల్లె, హరిజన వాడ,వడ్డెపల్లె, నల్లగుండ్ల పల్లె, గుర్రం వాండ్లపల్లెల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు.ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ నాలుగేళ్ళ కాలంలో తొంబై శాతానికి పైగా నెరవేర్చారన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,ఎంపీటీసీ లు ప్రభావతమ్మ,చిన్న రెడ్డి,సర్పంచ్ లు కామసాని చెన్న కేశవరెడ్డి,ఉమాపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పూడికతీతతో చెరువులకు పూర్వ వైభవం

విశాలాంధ్ర-గాలివీడు: అమృత్ సరోవర్' పథకం కింద చేపట్టిన పూడికతీత పనులతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి వాటికి పూర్వ వైభవం వస్తుందని కేంద్ర బృందం సి ఎన్ ఓ ప్రకాష్, జియో సైన్సి క్ పవార్ లు అన్నారు.శుక్రవారం వారు కేంద్ర బృం దం డ్వామా, ఉపాధి ఎంపీడీఓ లతో కలిసి గాలివీడు మండలంలోని గోరాన్ చెరువు , అరవీడు, కొర్లకుంట గ్రామాల్లో పర్యటించారు.ఆయా ప్రాంతాల్లో 'అమృత్ సరోవర్' పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. తొలుత గోరాన్ చెరువు గ్రామం గాలివీడు పెద్దచెరువు కట్టపై చేపట్టిన 'అమృత్ సరోవర్' పనులను పరిశీలిం చారు. ఈసందర్భంగా వారు స్థానిక ఉపాధి కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో ఆజాద్ కి మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 5 లక్షల చెరువులు అభివృద్ధి చేయాలని లక్ష్యగా వుందని అన్నారు. ప్రజల జీవన విధానం, పంటల సాగు, కూలీలకు పనుల వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు వృద్ధి: కేంద్ర బృందం సభ్యులు అరవీడు, కోర్లకుంటలలో చేపట్టిన చేసిన అమృత్ సరోవర్ పనులను తనిఖీ చేశారు.అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని,తద్వారా సాగునీటికి ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి యధుభూషణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి,ఇంచార్జ్ ఎంపీడీఓ శేఖర్ నాయక్,ఎస్సై వెంకట శివకుమార్, గోరాన్ చెరువు సర్పంచ్ దీప్తి, మండల వైసిపి సీనియర్ నాయుకులు,మాజీ ఎంపిటిసి చిన్న రెడ్డి, స్థానిక వైసీపీ నేతలు బ్రంహనంద రెడ్డి,వెంకటాద్రి సుబ్బారెడ్డి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది,కొర్లకుంట,అరవీడు గ్రామాల వైసిపి నాయకులు వున్నారు.

ఎల్టీ ఐ మైండ్ ట్రీ టెక్నాలజీస్‌ను సందర్శించిన బిటెక్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: మూడవ సంవత్సరము బి.టెక్ చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రీ విసిట్ లో భాగంగా బెంగుళూరు లోని ఎల్టీ ఐ మైండ్ ట్రీ టెక్నాలజీస్‌ను బిటెక్ విద్యార్థులు సందర్శించారు. ఇందులో బాగంగా అక్కడ పనిచేస్తున్న టాలెంట్ అక్విజేషన్ టీం తో విద్యార్థులు ముఖాముఖీ కార్యక్రమం లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ అనాలసిస్, అజుర్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, మెటావేర్ డెవలప్మెంట్ లపై విద్యార్థులకు శిక్షణను అందజేసినట్లు ఆయన అన్నారు. విద్యార్థులు ఆసక్తిగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారని, ఉద్యోగాలకు అవసమైన టెక్నాలజీ ల పై అవగాహన తీసుకుంటూ, అందులో ఉన్న సందేహాలను అక్కడ ఉన్న టాలెంట్ అక్విజేషన్ టీం తో అడిగి తెలుసుకున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమం లో ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ, ట్రైనర్ కవిప్రియ, జున్ను బాబు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులుగా సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి మండలంలోని మేడికుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు (గ్రేడ్2)గా నియమితులైన ఎం.సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామచంద్రారెడ్డి తంబళ్లపల్లి నియోజక వర్గం, పెద్దమండెం మండలం, కలిచర్ల జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యా రు. నూతన ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్రహ్మణ్యం స్వస్థలం వాయల్పాడు. వ్యాయామ ఉపాధ్యాయులుగా 18 సంవత్సరాలు అపారమైన అనుభవం కలిగి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బోధనా సిబ్బంది సహకారంతో క్రీడలకు ప్రాముఖ్యతను ఇవ్వడం, క్షేత్ర స్థాయిలో భాష మెరుగుదలకు కృషి చేయడం, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని అన్నారు. నూతన ప్రధానోపాధ్యాయునిగా విధులు స్వీకరించిన ఎం.సుబ్రహ్మణ్యం కు పాఠశాల సిబ్బంది సాధర స్వాగతం పలికి అభినందించారు.

జయమ్మకు నివాళులు అర్పించిన పెద్దబాబు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నందలూరు గ్రామంలోని అరిగెల నాని గారి అమ్మ అరిగెల జయమ్మ శుక్రవారం మరణించడంతో విషయం తెలిసుకున్న రాజంపేట యువ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా పెద్ద బాబు) ఆయన ఇంటికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ ఛైర్మెన్, అరిగెల సామిత్రి, ఎంపీటీసీ సోమిశెట్టి ప్రభాకర్, కాకి చంద్ర, పెనుబల నాగ సుబ్బయ్య, మండెం నాగరాజా, తదితర నాయకులు పాల్గొన్నారు.

యువగళానికి తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-సుండుపల్లి : రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం మండలంలో జరిగే నారా లోకేష్ పాద యాత్రకు భారీగా తెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు విద్యావేత్త జగన్మోహన్ రాజు పిలుపుమేరకు ప్రత్యేక వాహనాలలో తెలుగుదేశం నాయకులు భారీగా తరలి వెళ్లారు. గుండ్లపల్లి నుండి మాజీ ఎంపీటీసీ గురుస్వామి సుండుపల్లి తెలుగుదేశం నాయకుడు, శివరాం నాయుడు ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం నాయకులు తరలి వెళ్లారు.

ఐటిఐ ప్రవేశాలకు 14న కౌన్సిలింగ్: ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లాలోని మూడు ప్రభుత్వ,12 ప్రైవేట్ ఐటిఐ లలో వివిధ ట్రేడ్ లలో ప్రవేశాల కొరకు ఈనెల 14వ తేదీన బుధవారం రాజంపేట ప్రభుత్వ ఐటిఐ కేంద్రం నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ నెంబర్ 1 నుండి 59 వరకు ఉదయం 10 గంటలకు మరియు 60 నుండి 118 వరకు మధ్యాహ్నం రెండు గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.మెరిట్ అభ్యర్థులకు మొబైల్ ద్వారా సందేశం పంపించడం జరిగింది అన్నారు.కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్సి మార్క్ లిస్ట్, టిసి, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్, రెండు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, వికలాంగులు అయినట్లయితే సంబంధిత సర్టిఫికెట్, అగ్రవర్ణ పేదలైతే ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ లతో పాటు వెరిఫికేషన్ సర్టిఫికెట్ లతో హాజరు కావాలన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతగా దీన్నే మీద పల్లి

విశాలాంధ్ర-కురబలకోట: . మండలంలోని దిగువ బోయపల్లి గ్రామానికి చెందిన బోయపల్లి యువత కమిటీ సభ్యులైన శివ, రామ్మూర్తి, పవన్ కుమార్, గంగాధర, హరి, కనక రెడ్డి, కె.నరసింహులు ,అశోక్ కుమార్ ,సీఆర్పీఎఫ్ గంగాధర, నరసింహనాయుడు ,గుర్రం మణికుమార్, అన్నమయ్య, సి. రెడ్డి నరసింహులు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన క్రికెట్ టోర్నమెంట్ ను ముదివేడు ఎస్ ఐ మూబినా తాజ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.. తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన దాదాపు 20 జట్లు ఈ టోర్నమెంట్లు పాల్గొనడం జరిగింది. నీతి,నిజాయితీ గా చేప్పట్టిన ఈ క్రికెట్ ఈ టోర్నమెంట్లో శుక్రవారం దిగువబోయపల్లి ,దీన్నే మీద పల్లి జట్లు ఫైనల్ మ్యాచ్ ఆడారు.మొదటగా బ్యాటింగ్ చేసిన దీన్నే మీద పల్లి జట్టు 8 ఓవర్లు ఆడి 80 పరుగుల లక్ష్యాన్ని దిగువబోయపల్లి జట్టుకు నిర్దేశించింది.అనంతరం బ్యాటింగ్ చేసిన దిగువబోయపల్లి జట్టు లక్ష్యాన్ని ఛేదించలేక ఓటమి పాలైంది..దీనితో దీన్నే మీద పల్లి జట్టు గా విజేత గా 30,వేలు బహుమతి గెలుచుకుంది.రన్నర్స్ గా నిలిచిన దిగువబోయపల్లి జట్టు 15,000 బహుమతి ని అందుకుంది.ఈ బహుమతుల ను ముఖ్య అతిథిగా హాజరైన కేసీ రామచంద్ర, రామ మూర్తి చేతుల మీద గా బోయపల్లి యువత సభ్యులు సమక్షంలో అందచేశారు.రాబోయే రోజుల్లో ఇటువంటి నిస్వార్థ టోర్నమెంట్ లు మరిన్ని నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ముఖ్య అతిథి కేసీ రామచంద్ర , రామ మూర్తి, అశోక్ లు కోరారు..దిగ్విజయంగా జరిగిన ఈ టోర్నమెంట్ కు సహకరించిన వారికి బోయపల్లి యువత సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న సమగ్ర భూ సర్వేలో సర్పంచ్ హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: జగనన్న సమగ్ర భూ సర్వేలో సర్పంచ్ హబీబ్ బాషా పాల్గొన్నారు. తొలుత ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డిని కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా మాటలాడుతు జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిం చడం జరిగిందని తెలిపారు. పంచాయతీ అభిరుద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు అబిద్,నాగరాజ్ నాయక్, పిక్కా రమణ, సాంబశివ రెడ్డి, నాయకులుకాలనీ చిన్నా,మునీర్, రియాజ్, మణి,ఈఓ ప్రసాదరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్,సర్వేయర్ చంద్ర రెడ్డి,ఉమాపతి పాల్గొన్నారు.

అంగన్‌వాడి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : ఏఐటీయుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అంగన్ వాడిలో పనిచేస్తున్న కార్యకర్తలను హెల్పర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నంద్యాల సరోజమ్మ ముఖ్యమంత్రిని కోరారు. శుక్రవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగిగా ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారిని పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదన్నారు. అందులో భాగంగానే అంగన్ వాడిలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అందరిని పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి నాడు చేపట్టిన పాదయాత్రలో హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి నాలుగు సంవత్సరా లు అయినా ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రతినెల 5వ తేదీ లోపల గౌరవ వేతనం అంగనవాడి బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రేషన్‌షాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యకర్తలు, హెల్పర్స్ 47 సంవత్స రాలుగా పని చేస్తున్నార న్నారు. ప్రభుత్వాలు మారిన అంగన్వాడి సిబ్బంది చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారే తప్ప సమస్యలు మాత్రం పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం స్పందించిఅంగన్‌వాడి సిబ్బందిని పర్మినెంట్ చేసి సహకరించాలన్నారు.

నేడు నాగారపమ్మ మారుపల్లెం తిరుణాల

విశాలాంధ్ర- సుండుపల్లి : భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి నాగారపమ్మ మారుపల్లెం తిరుణాల నేడు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు తెలియ జేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అభిషేకములు నిర్వహిస్తారని అలాగే మొ క్కుబడులలో భాగంగా ఉపవాసాలతో ఉండి ఒక్క పొద్దులు చెల్లించడంతో పాటు ఆలయంలో ఉన్న నాగలరాళ్ల పుట్ట వద్ద వరపడుట కార్యక్రమం నిర్వహిస్తారని సాయంత్రం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రికి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలచే మేళ తాళాలతో చాందిని బండ్లు తిరిగి తిరుణాల అత్యంత వైభవంగా జరుగుతుందని కావున ప్రజలు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ పూజారులు తెలిపారు.

దళారీలతో నష్టపోకుండా చర్యలు చేపడతాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: వ్యవసాయ రైతులు దళారీల వలన నష్టపోకుండా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులతో కలసి చర్చించి నివారణ చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు పేర్కొన్నా రు. శుక్రవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాదినేని వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి సమన్వయంతో కృషి చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి సహకారంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష ను కలిసి కోడూరు మామిడికాయల యార్డ్ లో కూడా తిరుపతి మార్కెట్ లో ఉన్న మామిడి ధరలకు తగ్గకుండా రైల్వేకోడూరు మామిడి రైతులకు ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వివరించామన్నారు. స్పందించిన కలెక్టర్ మామిడి వ్యాపారస్తులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నా రు. వ్యవసాయ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఎరువుల వివరాలను ఆయా పంచాయతీల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలకు రైతులు వెళ్లి తెలుసుకోవచ్చు న్నారు. మండల వ్యవసాయ మండలి సలహా చైర్మన్ మాదినేని వెంకటరెడ్డి మాట్లాడుతూ సీజన్ లో రైతులకు ఇబ్బంది లేకుండా అవసరమైన నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో విపిఆర్ కంద్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, మండల వ్యవసాయశాఖ అధికారి జి.సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి ఆసియా, వెలుగు ఏపిఎం రవికుమార్, ఉపాధి ఏపీఓ ఉమామహేశ్వర్, ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణే ఎస్టీయూ ధ్యేయం

విశాలాంధ్ర - రాజంపేట: విద్యా రంగ పరిరక్షణే ఎస్‌టియు ధ్యేయమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం రాజు అన్నారు. శుక్రవారం ఎస్ టి యు 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట రీజియన్ కన్వీనర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు వైయస్ రాజు అధ్యక్షతన, రీజియన్ లోని రాజంపేట, పుల్లంపేట, పెనగలూరు, నందలూరు నాయకులు మరియు కార్యకర్త లు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియే ట్ అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ జూన్ 9, 1947 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అందరి వాణి గా ఆవిర్భవించి...ప్రస్తుతం విద్యారంగ పరిరక్షణనే ఎస్‌టియు ధ్యేయంగా నిలిచిందన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై అవిరళ కృషి చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం యస్.టి.యు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సురేంద్ర, గోపాల్ రెడ్డి, నాగరాజు, ఆలూరి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, ఓబులేసు, హరి,పెంచలయ్య, రామక్రిష్ణ, లోకేశ్వర్ రాజు,భాస్కర్ సూరి, మోహన్ రావు,వెంకటేశ్వర రెడ్డి,శివారెడ్డి, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా అమృత్ తేజ

విశాలాంధ్ర-పీలేరు: కాంగ్రెస్ పార్టీ పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గా అమృత్ తేజ ను నియమిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారు,వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని అసెంబ్లీలకు కోఆర్డినేషన్ కమిటీలు వేయడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదేవిధంగా పీసీసీ కో ఆప్షన్ సభ్యులుగా ఉన్న అమృత్ తేజ ను అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గా నియమించడంతో తన పై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు.అమృత్ తేజ తో పాటు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గా నియమితులైన ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ కి, ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లిమెంట్ అధ్యక్షులు సంపత్ కి అలాగే మిగిలిన పదకొండు మంది సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరం కలిసి కట్టు గా కృషి చేస్తాం అని తెలిపారు.దేశం రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని తెలిపారు.అలాగే తన నియామకానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలిపై కొడుకు, మనవడు దాడి

విశాలాంధ్ర-రాజంపేట: ఆస్తి తగాదాల కారణంగా గుడిలో సేద తీరు తున్న వృద్ధురాలిపై ఆమె కుమారుడు మనవడు దాడి చేసిన ఘటన శుక్రవారం యర్రబల్లిలో చోటు చేసుకుంది. వృద్ధురాలి చిన్న కుమారుడు షేక్ కరీముల్లా తెలిపిన వివరాల మేరకు సమాచారం ఇలా ఉన్నాయి. షేక్ షరీఫా బీ, హాసిన్ సాహెబ్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వారికి రెండు మిద్దెలు ఉండగా కుమారులు ఇరువురికి చెరొక మిద్దె పంచేందుకు చూడగా పెద్ద కుమారుడు ఎస్.మస్తాన్ రెండు మిద్దెలు తనకే కావాలని గత కొంతకాలంగా తరచూ గొడవపడే వాడని., పోరు భరించలేక వృద్ధ దంపతులు ఇద్దరూ కుమారులకు దూరంగా మనుమడితో కలిసి ఎర్రబల్లిలో నివాసం ఉండేవారని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పెద్ద కుమారుడు మస్తాన్, తన కుమారుడు షాహిద్ తో కలిసి ఎర్రబల్లిలోని చౌడేశ్వరి ఆలయంలో సేద తీరుతున్న తన తల్లి షరీఫా బీ సేద తీరుతుండగా బూజు కర్రతో దాడి చేసి నెట్టివేయడంతో తలకు గాయమైందని తెలిపారు. గాయ పడిన షరీఫా బీ ను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను అందిస్తు న్నారు. ఏమాత్రం మానవత్వం లేకుండా సొంత కుమారుడు, మనవడే ఆస్తి కోసం వృద్ధురాలిని చంపేందుకు సిద్ధపడ్డారని కరిముల్లా ఆవేదన చెందారు. ఈ ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.

పాత కక్షలతో దంపతులపై దాడి..



విశాలాంధ్ర-మదనపల్లి : పాత కసిల మనసులో పెట్టుకొని దంప తులపై దాడి జరిగిన సంఘటన శుక్రవారం ఎల్లుట్ల గ్రామం నల్లగుట్ట పల్లి దళితవాడలో శుక్రవారం జరిగింది. బాధితులు గుర్రంకొండ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా వున్నాయి... నల్లగుట్ట పల్లికి చెందిన వెంకటరమణ32, డ్రైవర్గా పని చేసి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అదే ఊరికి చెందిన వెంకటాచలపతికి దారి విషయమై గతంలో పాత కక్షలు ఉన్నాయి.. గొడవల కారణంగా వెంకటరమణ డ్రైవర్ పని చేసుకుం టూ గుర్రంకొండలో కాపురం పెట్టి అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో గంగ జాతర కారణంగా గురువా రం ఎల్లుట్లలోని నల్లగుట్టపల్లి దళిత వాడకు వచ్చిన వెంకటరమణ, అతని భార్య రమణమ్మ 24 ల పై గ్రామానికి చెందిన వెంకటా చలపతి వర్గీయులు ఊర్లోకి ఎందుకు వచ్చావు అంటూ గొడవకు దిగి రాళ్లు, కరలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.

ఘనంగా ప్రారంభమైన మారమ్మతల్లి పొంగళ్లు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె నందు వెలసిన శ్రీ మారమ్మతల్లి పొంగళ్లు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పొంగళ్ల మహోత్సవంలో శుక్రవారం మహాగణపతి పూజను నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఉభయదార్లు చేత 101 టెంకాయలను పూజను నిర్వహించగా సాయంత్రం సామూహిక కుంకుమార్చన లు, మూలమంత్ర హోమములను పురోహితులు బ్రహ్మశ్రీ బందాత్మకూరు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిపించడం జరిగింది. ఈ రోజు చండీకలశస్థాపనలు, అమ్మవారికి మూలమంత్ర హోమములను మేడా విజయశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్ననట్లు ఆలయ ధర్మకర్త శింగమాల దుర్గారెడ్డి, కార్యనిర్వాహకులు తెలిపారు.

75 రోజుల జనం కోసమే జనసేన పాదయాత్ర

విశాలాంధ్ర-మదనపల్లి: అధికారుల దృష్టికి తీసుకెళ్లగల్యం కొన్ని సమస్యలకు పరిష్కారం చేయగలిగం ఎంతోమందికి ఆర్థిక సాయం అందించగలిగాం. మదనపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం లక్ష్యంగా నేను మదనపల్లె రూరల్ కాశీరావుపేట నందు ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ప్రారంభించిన జనం కోసమే జనసేన పాదయాత్ర ఈరోజు తో 75 వ రోజుకు చేరుకున్న సందర్భంగా జనసేన పార్టీ చంద్ర కాలనీ నాయకులు అఫ్సర్,శమీ ఆధ్వర్యంలో 75 రోజులకు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని పాదయాత్ర ఇంటింటికి జనసేన సిద్ధాంతాలు తెలియజేయడం జరిగింది గడచిన 75 రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యంగా మదనపల్లి రూరల్ ప్రాంతంలోని పల్లెలన్నీ తిరిగి ఆ పల్లెల సమస్యలు ఆయా సచివాలయాల్లో మండల ఆఫీసులో కుంకివారిపల్లి రోడ్డు సమస్య గురించి పంచాయతీరాజ్ అధికారులు గానీ సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు గాని ఎన్నో సమస్యలపై వినతులిచ్చి మేము ఈ జనం కోసమే జనసేన పాదయాత్రలో ఎత్తి చూపిన సమస్యలు ఎన్నో పరిష్కరించబడ్డాయి కూడా ఇంకెన్నో అధికారుల దృష్టి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి దీనిపైన మరింత స్థాయిలో ఉద్యమం చేసే విధంగా మా కార్యాచరణ చేపట్టబోతున్నాం మదనపల్లి మున్సిపాలిటీ బికేపల్లి సంబంధించి కాలువలు రోడ్లు తాగునీటి వ్యవస్థలేనందున దాని గురించి కూడా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది అలాగే మున్సిపాలిటీ స్పందన కార్యక్రమంలో కమిషనర్ గారికి కూడా ఈ సమస్యల గురించి వినతిపత్రం అందజేసి 20 రోజుల్లోగా తగు చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా నిరసన దీక్షలు చేపడతామని కూడా తెలియజేయడం అందరికి విదితమే అలాగే ఈ 75 రోజుల్లో ఎంతోమంది ముఖ్యంగా ఒంటరి మహిళలకు వృద్ధులకు వికలాంగులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ 75 రోజుల జనం కోసమే జనసేన పాదయాత్రకు సహకరించి పాదయాత్రలో పాల్గొన్న ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అలాగే మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు వాళ్ళు చూపించిన ఆధార అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ పాదయాత్రనిలాగే మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లే వరకు ప్రజల తరఫున పోరాడి పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ్మూర్తి సిద్దయ్య సుభాష్ దిసుజా శ్రీనాథ్ పవన్ నరేష్ ఆయాజ్ జాఫర్ జనసేన వీర మహిళలు మల్లికా శోభ రూప సునీత శ్రీదేవి పాల్గొన్నారు.

కాన్పులకు ముహూర్తాలు వద్దు

-డాక్టర్: రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: సాధారణ సుఖప్రసవం తల్లి బిడ్డలకు ఆరోగ్యదాయ కమని డాక్టర్.రమేష్ రెడ్డి గర్భిణిలకు హితవు పలికారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్.రమేష్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించిన నెలవారీ పి.యం.యస్.యం. అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వ్యాధుల నిర్ధారణ, ఆరోగ్య పరీక్షలతో పాటు ఆరోగ్య మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ,కాన్పులకు ముహూర్తాలు నిర్ణయించుకోవద్దని, మారుతున్న ఆధునిక పోకడలతో కొందరు దంపతులు తమకు పుట్టబోయే బిడ్డ మేలైన మంచి జాతకం , ప్రసిద్ధి గాంచిన రోజుల్లో జన్మించాలని, సిజేరియన్ (ఆపరేషన్) కాన్పులు చేసుకోవడం వల్ల నేడు ఆపరేషన్లు అధికంగా పెరిగి, సాధారణ కాన్పులు భారీగా తగ్గుతున్నాయని, తల్లి,బిడ్డలకు కొద్దీపాటి ఆరోగ్య సమస్యలు లేకపోలేదని, గర్భిణికాలంలో నెలలు నిండిన సాధారణ సుఖప్రసవం తల్లి బిడ్డకు ఎంతోమేలని,ప్రతి గర్భిణి గుర్తించాలని, గర్భిణీ నమోదు నుండి ఉచిత ఆరోగ్య సేవలు, సలహాలు సక్రమంగా పాటిస్తే సాధారణ ప్రసవం సానుకూలమని,ఎలాంటి సందేహం లేదని, గర్భిణి కాలంలో తల్లికి గాని, గర్భములో శిశువుకి గాని, అసాధారణ ఆరోగ్య సమస్యలున్నచో, స్త్రీల వ్యాధి నిపుణుల సూచన సలహాల మేరకు సిజేరియన్ ఆపరేషన్ కు గర్భిణిస్త్రీలు అంగీకరించాలని, తల్లిబిడ్డల సంక్షేమం దృశ్యా ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఆరోగ్యసేవాల్ని సద్వినియోగం చేసుకోవాలేతప్ప ఆర్థిక ఇబ్బందులకు లోను కావద్దని డాక్టర్ రమేష్ రెడ్డి గర్భిణిలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ఏఎన్ఎం. నాగవేణి, స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

హరీష్ రెడ్డి కార్యాలయంలో ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర-పీలేరు : ఏపీఎండిసి డైరెక్టర్ సి. హరీష్ రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ముస్లింలు ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డికి ముస్లింలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువలతో సత్కరించారు. మరికొందరు గజమాలలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం , హరీష్ రెడ్డికి మరింత ఉజ్వల భవిష్యత్తు చేకూరాలని దువా ప్రార్ధనలు చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షుడు చిన్న ఎల్లప్ప , కార్పెంటర్ అసోసియేషన్ నాయకుడు సైఫుల్లా, మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, రహంతుల్లా, జాకీర్, ఖాదర్ బాషా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి
- సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ స్థలాల పరిరక్షణకు తీర్మానం

విశాలాంధ్ర -రాజంపేట : పట్టణాభివృద్దే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలోని సభా భవనంలో చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని పలు అభివృద్ధి పనులు పై చర్చించి తీర్మానం చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద గల 48 బ్లాకులలో ఆక్రమణలు తొలగించి సుందరీకరణ గావించి డ్వాక్రా మహిళలకు రైతు బజారు, పార్కు ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశారు. పాత బస్టాండు సమీపంలో 961/ఎ సర్వే నెంబరులో 19 సెంట్లు స్థలాన్ని 1954 అక్టోబర్ 10వ తేదీన అప్పటి గ్రామపంచాయతీ అధికారులు పెట్రోలియం పంపు ఏర్పాటుకు లీజుకు ఇచ్చారని., 2015 నుండి నేటి వరకు భారత్ పెట్రోలియం యాజమాన్యం స్పందించక పోవడంతో వారితో 2023 మార్చి 9 వ తేదీన మునిసిపల్ చైర్మన్, కమిషనర్లు సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని.. సమావేశంలో పెట్రోల్ పంపు యాజమాన్యం ఎస్.సత్యనారాయణ అండ్ సన్స్ ఒక మాసం గడువు కోరి నేటికీ స్పందించకపోవడం చేత భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారిని ఖాళీ చేయించి స్వాధీనం చేసుకునేందుకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. ప్రజా ప్రయోజనాల రీత్యా పట్టణ పరిధిలోని ఐదు కిలోమీటర్ల పరిధిలో గల ప్రభుత్వ భూములను మునిసిపాలిటీ స్వాధీనపరచుకొనుటకు జిల్లా కలెక్టర్ అనుమతి కోరుతూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఎర్రబల్లి, తాళ్లపాక గ్రామాలలో గల 1224/1, 1274/2 సర్వే నంబర్లలో గల 14 ఎకరాల ప్రభుత్వ భూమిలో వైయస్సార్ ఇండోర్ స్టేడియం కు పది ఎకరాలు, 1224/1, 1274/2 సర్వే నంబర్లలోని 14 ఎకరాలలో వైయస్సార్ శిల్పారామం ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసం, పట్టణ ప్రజల సౌకర్యార్థం పై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ జనార్దన్ రెడ్డి, డిఈ ఈశ్వర్ రెడ్డి, మేనేజర్ శేషపాణి, ఏఈ మల్లేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరినాథ్, మధుసూదన్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సుమియా, కౌన్సిలర్లు డొంక సురేష్, రేనాటి రాఘవేంద్ర వర్మసని శెట్టి నవీన్ కుమార్,న్యామతుల్లా, తుపాకుల అశోక్ కుమార్,చప్పిడి శ్వేతారెడ్డి, పసుపులేటి సుధాకర్, విష్ణువర్ధన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో వాలంటీర్ మృతి

విశాలాంధ్ర- పెద్దతిప్ప సముద్రం : టి.సదుం గ్రామానికి చెందిన వాలంటీర్ టి.జయచంద్ర (26) విద్యుత్ షాక్ కు గురై దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... పెద్దతిప్ప సముద్రం మండలం టి.సదుం గ్రామానికి చెందిన టి. జయచంద్ర గ్రామంలో వాలంటీర్ గాను, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. శుక్రవారం కూలి పనుల నిమిత్తం మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ పొలంలో ఉన్న అల్లనేరేడు చెట్టులో నేరేడు కాయలు కోస్తుండగా చెట్టు మీద వెళ్ళిన విద్యుత్ తీగలు తగిలి చెట్టు పై నుండి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో జయచంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బంధువులు హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే జయచంద్ర మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతునికి భార్య ఓ కుమారుడు ఉన్నారు. వాలంటీర్ జయచంద్ర మృతితో టి. సదుం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

సోమశిల ఎత్తిపోతల పథకం ఏమైంది: సీపీఐ

విశాలాంధ్ర-గోపవరం : ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో భాగంగా బద్వేలు నియోజకవర్గం బద్వేలు పట్టణం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద సోమశిల ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతుల కళ్ళలో ఆనందం చూస్తానని ఆనాడు వేలాదిమంది సమక్షంలో ఇచ్చిన మాట ఏమైందని సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు అన్నారు. శుక్రవారం ప్రెస్‌మీట్‌లో ఇమ్మానుయేలు మాట్లాడుతూ కుందూఎత్తిపోతల పథకం కుదేలైందా, బ్రహ్మసాగర్ నిండింది లేదు బద్వేలు నియోజకవర్గంలో పంటలు పండింది లేదు అని ఆయన మండిపడ్డారు. బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం అట్లూరు బద్వేలు ఈ మూడు మండలాలు సుభిక్షంగా వ్యవసాయం సాగు సాగాలంటే ఈ ప్రాంతానికి కచ్చితంగా వెనుక జలాల ద్వారా ఎత్తిపోతల పథకం అవసరం అని ఎందుకంటే ఈ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉన్నది బద్వేల్ నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి వెనుక జలాలను తాగునీటికి గాని సాగునీటికి గాని ఉపయోగించుకోలేని పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజలు ఉండడం ఈ ప్రాంత ప్రజల యొక్క దౌర్భాగ్యం ఇదే విషయమై బద్వేలు పెద్ద చెరువుకు సోమేసుల వెనక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకురావాలనటువంటి అంశం మీద వామపక్షాలు సోమశిల వెనక జలాల సాధన సమితి ప్రజా సంఘాలు అవిరాళంగా కృషిచేసి అనేక పోరాటాలు చేసి పాదయాత్రలు చేసి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా జీవోను సాధించడం జరిగింది. అయితే అప్పటి ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడం వల్ల ఆ పథకం వెనుకబడింది ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా బద్వేలుకు వచ్చినప్పుడు బద్వేలు నడిబొట్టులోని అంబేద్కర్ సాక్షిగా ఆయన ఈ విషయంపై స్పందించి 184 కోట్ల ఖర్చుతో కూడిన ఈ ప్రాజెక్టు మన ప్రభుత్వం రాగానే నిధులు కేటాయించి సంవత్సరం లోపు సోమశిల వెనుక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా పెద్ద చెరువుకు నీళ్లు మళ్లించి ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఆయన ముఖ్యమంత్రి పదవి అలంకరించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ అధి గతి లేకుండా పోవడమేంటని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మళ్లీ జగన్మోహన్ రెడ్డి పునః పరిశీలించి ఈ ప్రాంతానికి సోమశిల వెనుక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయాలని గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి జీవోను ఆధారంగా చేసుకొని నిధులు కేటాయించి అతి తక్కువ దూరం ఉన్నటువంటి నీటిని బద్వేలుకు తరలిస్తే అట్లూరు గోపవరం బద్వేలు చుట్టూ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 36 చెరువులలో నీరు నిండి ఈ ప్రాంతం వ్యవసాయంగా భూసారంగా కలకలాడుతుందని ఆ విషయాన్ని ముఖ్యమంత్రి ఆలోచించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాల్సి నటువంటి బాధ్యత ముఖ్యమంత్రికి ఉందని లేనిపక్షంలో మరో ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు నరసింహులు చంద్ర సురేష్ పాల్గొన్నారు.